# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in  ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం  తెలుగు దిన పత్రిక

సంపుటి : 02  సంచిక : 141  గుంటూరు, శనివారం  31- 01 - 2026  పేజిలు : 4  వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349




గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన డా. కానూరి–జింకానా మాతా శిశు వైద్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేసిన గౌరవనీయులు మన ప్రియతమ ముఖ్యమంత్రి మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి హెలిప్యాడ్ వద్ద మర్యాదపూర్వంగా కలిసి స్వాగతం పలికిన గుంటూరు మాజీ మేయర్ టీడీపీ రాష్ట్ర నాయకులు పీపుల్స్ లీడర్ శ్రీ కన్నా నాగరాజు గారు

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా గారు





**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించిన శాసనసభ్యులు కన్నా గారు గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు ... ఈ సందర్భంగా ప్రజలు. నా దృష్టికి కొన్ని సమస్యలు. గృహ,పెన్షన్, వైద్యం,పలు సమస్యలు తీసుకొచ్చారు. సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అందరి సమస్యలు పరిష్కరిస్తామని, హామీ ఇచ్చారు

## అవార్డులు ఆమె సొంతం

### ఆమె స్టాఫ్ నర్స్ shebha



వైద్య విధాన పరిషత్ పల్నాడు జిల్లా లో స్టాఫ్ నర్స్ గా పని చేస్తున్న ంష్త్రవఎష్త్రు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ అవార్డులను సొంతం చేసుకుంటున్నారు వైద్యరంగంలో కీలకమైన నర్సింగ్ వృత్తికి గౌరవాన్ని హుందాతనాన్ని తీసుకువస్తున్నారు చిలకలూరిపేట ఏరియా వైద్యశాలలో స్టాఫ్ నర్స్ గా పనిచేస్తున్న ఆమె ఆసుపత్రికి వచ్చే రోగులకు అమూల్యమైన సేవలు అందిస్తూ జిల్లా ఉన్నతాధికారుల ప్రశంసలు పొందుతున్నారు ఆమె సేవలను గుర్తించిన పలనాడు జిల్లా అధికారులు ఇటీవల నర్సాపేటలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమెకు జిల్లా స్థాయి ఉత్తమ స్టాఫ్ నర్స్ గా అవార్డును అందించారు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆమె అవార్డును ప్రశంస పత్రాన్ని అందుకున్నారు2023 లో సత్తనపల్లి ఏరియా వైద్యశాలలో స్టాఫ్ నర్సుగా పనిచేసిన సమయంలో కూడా ఆసుపత్రికి వచ్చే రోగులకు తన అమూల్యమైన సేవలు అందించి అధికారుల మనల్ని పొందారు సేవలకు గుర్తింపుగా2023 లో కూడా పల్నాడు జిల్లా స్థాయిలో ఉత్తమ స్టాప్ నర్సుగా అవార్డును ప్రశంస పత్రాన్ని అప్పటి ఉన్నతాధికారుల చేతుల మీదుగా పొందారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవార్డు రావడం తనకు

ఎంతో సంతోషంగా ఉందని బాధ్యతలను మరింత పెంచిందని అన్నారు వైద్య రంగంలో రోగులకు సేవలు అందిస్తున్న తమలాంటి నర్సులకు ప్రభుత్వం అవార్డులు ఇచ్చి ప్రోత్సహిస్తుందన్నారు సత్తనపల్లి లో గాని చిలకలూరిపేటలో గాని తన తోటి స్టాప్ నర్సులు సహాయ సహకారాలు డాక్టర్ల సహకారంతోనే తనకు అవార్డు లభించిందన్నారు

## క్రైంకౌంటర్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మార్వో ధనలక్ష్మి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** అనతి కాలంలోనే ప్రజలకు చేరువైన తెలుగు దినపత్రిక క్రైమ్ కౌంటర్ క్యాలెండర్ ను శుక్రవారం పెదకూరపాడు మండల తాసిల్దార్ ఎన్ . ధనలక్ష్మి ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు పనిచేయాలని అన్నారు . జర్నలిజం గౌరవప్రదమైన వృత్తి అని తెలిపారు . జర్నలిస్టు ద్వారానే సమాజంలో ఏమి జరుగుతుందో అధికారులకి తెలుస్తుందని చెప్పారు . నాలుగో స్తంభంగా మీడియాకి గౌరవ ప్రధానమైన స్థానం ఉందన్నారు . క్యాలెండర్ ద్వారా కాల గమనాలు నెలలలోవచ్చు ప్రముఖ దినాలు అన్ని తెలియజేయడం మంచిదన్నారు . ఈ కార్యక్రమంలో వీఆర్వోలు స్లివ కుమార్, నరసింహారావు, శ్రీకాంత్, జ్యోతి, వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు





**నరసరావుపేట నియోజకవర్గం** నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కాలేజ్ గ్రౌండ్ నందు నూతన పల్నాడు జిల్లా అధ్యక్షులుమరియు పల్నాడు జిల్లా కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవంలో పాల్గొనినూతన తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు శ్రీ షేక్ జానీ సైదా గారికి మరియు జిల్లా కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన. శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు

## ప్రతిష్టాత్మకంగా ప్రజా దర్బార్ కార్యక్రమం



**చీరాల: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, యువ నాయకులు గౌరీ అమర్నాథ్ లు పాల్గొని ఆయా సమస్యలపై ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. మొత్తం 70 అర్జీలకు పైగా వచ్చాయని వీటిని ఆయా శాఖల అధికారులకు బదిలీ చేసి వెంటనే పరిష్కరించడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు, మహిళా అధ్యక్షురాలు లలిత, పట్టణ అధ్యక్షురాలు నాగేంద్ర మణి, ప్రజలు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్ రాంబాబు



**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** రావినూతల గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాంబాబు పాల్గొని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు గర్భకోశ, సాధారణ వ్యాధులు, సూడి పరీక్షలు వంటి వాటిని నిర్వహించడం జరిగిందని అన్నారు. మేకలకు నట్టల నివారణ మందులను అందించడం జరిగిందని డాక్టర్ రాంబాబు తెలియచేశారు. కోళ్లు, గొర్రెలు మేకలకు ఆయా టీకాలు వేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రీను, అనిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల రక్షణ కోసమే చట్టాలు ఎమ్మార్వో ధనలక్ష్మి, ఎంపీడీవో సాయి లీల





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం హుస్సేన్ నగరం గ్రామములోని ఎస్సీ కాలనీ లో శుక్రవారం మండల తాసిల్దార్ ధనలక్ష్మి , ఎంపీడీవో సాయి లీల ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌరహక్కులు, అంటరానితనం నిర్మూలించడం, కులవివక్ష గురించి గ్రామప్రజలకు అవగాహన కల్పించారు . ప్రజల రక్షణ కోసమే చట్టాలు ఉన్నాయని, పౌరులు తమ హక్కులను కాపాడుకోవాలని, సూచించారు . రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ వార్డెన్ , వీఆర్వో జ్యోతి , వీఆర్ఏ సీతారామరాజు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## స్వస్థ హాస్పటల్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే రామాంజనేయులు కు ఆహ్వానం




**ఒంగోలు, అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సాయి తేజ, డాక్టర్ ప్రదీప్ లు శుక్రవారం పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 4వ తేదీన గుంటూరులో నూతనంగా ప్రారంభించనున్న స్వస్థ హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావలసిందిగా వారు ఎమ్మెల్యేను కోరారు. పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలకు బాసటగా ఉండేందుకు స్వస్థ హాస్పటల్ ను ప్రారంభిస్తున్నట్లు వారు ఎమ్మెల్యేకు వివరించారు. హాస్పటల్ నందు టెక్నాలజీతో కూడిన అన్ని రకాల పరికరాలు ఏర్పాటు చేసినట్లు డాక్టర్ సాయి తేజ ఎమ్మెల్యే రామాంజనేయులు కు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో స్వస్థ హాస్పటల్ ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి తప్పకుండా వస్తానని ఎమ్మెల్యే వారికి తెలియజేశారు.

## పంచాయతీలకు ట్రై సైకిల్స్ అందజేత



**అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం 26 గ్రామ పంచాయతీలకు ట్రై సైకిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు, ఎంపీడీవో వరూధిని పాల్గొని పంచాయతీ కార్యదర్శులకు ట్రై సైకిల్స్ అందజేశారు. గ్రామాలలో స్వచ్ఛతే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు క్లాప్ మిత్ర లు పాల్గొన్నారు.

## క్రైంకౌంటర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఏఆర్, ఏటుకూరి, గల్లా






**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** క్రైమ్ కౌంటర్ తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను పెదకూరపాడు తెదేపా మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, మాజీ అధ్యక్షులు అర్తి మల్ల రమేష్, మండల మాజీ ఎంపీపీ గల్లా బాబురావు శుక్రవారం ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి.??



**పెద్దవడుగూరు, జనవరి 30 క్రైమ్ కౌంటర్ రాము రిపోర్టర్** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామ పొలంలో క్వార్ట్స్ మైనింగ్ జరుగుతున్న ప్రదేశంలో గురువారం రాత్రి 8 గంటల సమయంలో దుర్గాప్రసాద్, వయసు 38 సంవత్సరములు ధవలేశ్వరం గ్రామం తూర్పుగోదావరి జిల్లా అక్కడ లేబర్ పనిచేసే అతను నడుచుకుంటూ వస్తుండగా అతని వెనకాల ఒక జెసీబీ లోడర్ బ్రేక్ ఫెయిల్ అయి వాహనం స్టీరింగ్ స్టక్ అయిపోయి అదుపుతప్పి వాహనం తిరిగి పడినది. ఆ సమయంలో పక్కనే నడుచుకుంటూ వెళుతున్న అతనిపై వాహనం పడి అతనికి తీవ్ర గాయాలు అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. అతని తమ్ముడు జగదీష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు ప్రమాదవశాత్తు మరణముగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .

## వివాహ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** అమరావతి గ్రామంలో జరిగిన షేక్ జానీ బాషా కుమారుడి వివాహ వేడుకకు శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ జానీ సైదా , మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## టెన్త్ లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి: ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:**క్రీడలకు ప్రాధాన్యత కల్పించండి ఉత్తమ విద్యార్థులకు శివశక్తి అవార్డులు పదో తరగతి (టెన్త్) పరీక్షల్లో వినుకొండ నియోజకవర్గం నుండి 2 వేల మంది విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక చీఫ్ విప్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులతో సమావేశమయ్యారు. విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడానికి ప్రణాళికాబద్ధమైన అధ్యయనం చేయాలన్నారు. బలహీనంగా ఉన్న సబ్జెక్టులపై దృష్టి సారించి విద్యార్థులకు మంచి బోధనను అందించాలని సూచించారు. ప్రతి శనివారం నో బ్యాగ్ డే పాటిస్తూ విద్యార్థులకు క్రీడల్ని ప్రోత్సహించి, నైతిక విలువలు, మానవతా విలువలు బోధించాలని తెలిపారు. పదో తరగతిలో వినుకొండ నియోజకవర్గం లో స్టేట్ ఫస్ట్, జిల్లా ఫస్ట్ మార్కులు వచ్చిన విద్యార్థులకు, ఉత్తమ విద్యార్థి, ఉత్తమ స్కూలు, ఉత్తమ ఉపాధ్యాయులు మూడు విభాగాల్లో శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ నుండి ఉత్తమ అవార్డులు, రివార్డులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ర్యాంకులతోపాటు క్రమశిక్షణ ఉన్నత ఆశయాలు అలవర్చుకునే విధంగా ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వాలని సూచించారు. సమావేశానికి డిప్యూటీ డీఈవో సుభాని, రిసోర్స్ పర్సన్ ప్రసాదరావు రావు, ఎంఈఓ జఫ్రెల్లా ఖాన్ తదితరులు ఉన్నారు.

# పర్చూరు నియోజకవర్గానికి అరుదైన రాష్ట్ర స్థాయి గౌరవం

- ఏపీ విత్తన ధృవీకరణ సంస్థ పాలక మండలిలో పర్చూరుకు స్థానం
- రాష్ట్ర డైరెక్టర్ గా మాలెంపాటి సత్యనారాయణ
- సత్యనారాయణ నియామకం రైతాంగానికి గర్వకారణం
- సత్యనారాయణకు ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు



**పర్చూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. వ్యవసాయం అంటే కేవలం సాగు కాదు...నాణ్యమైన విత్తనం నుంచే రైతు భవితవ్యం మొదలవుతుంది. అలాంటి కీలకమైన విత్తన వ్యవస్థను నియంత్రించే రాష్ట్ర స్థాయి సంస్థలో పర్చూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం లభించడం అరుదైన ఘట్టంగా మారింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన ధృవీకరణ సంస్థ పాలక మండలిలో విత్తన వినియోగ రైతుల ప్రతినిధిగా మాలెంపాటి సత్యనారాయణను ప్రభుత్వం నామినేట్ చేసింది. ఈ మేరకు వ్యవసాయ,సహకార శాఖ గురువారం జి ఓ ఆర్ టి నెంబర్ 67 విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ూూూూూూ నియమావళి ప్రకారం రాష్ట్రస్థాయిలో ఇద్దరు డైరెక్టర్లను నియమిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. బాపట్ల జిల్లా కారంచేడు మండలం స్వర్ణ గ్రామానికి చెందిన సత్యనారాయణకు అవకాశం లభించడం పర్చూరు నియోజకవర్గానికి అరుదైన గౌరవంగా నిలిచింది. రెండు సంవత్సరాల పాటు ఆయన పాలక మండలి సభ్యుడిగా కొనసాగనున్నారు. రాష్ట్రంలో విత్తనాల నాణ్యత, ధృవీకరణ, రైతులకు అందే విత్తనాల ప్రమాణాలను నిర్ణయించే కీలక సంస్థలో రైతు ప్రతినిధిగా(డైరెక్టర్ గా) సత్యనారాయణ ఉండడం ద్వారా పర్చూరు రైతుల సమస్యలు నేరుగా ప్రభుత్వస్థాయిలో వ్యవసాయ శాఖ వేదికకు చేరనున్నాయి. విత్తన ధృవీకరణ సంస్థ పాలక మండలిలో పర్చూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం లభించడం రైతాంగంలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు..

ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీడ్ సర్టిఫికేషన్ అథారిటీ డైరెక్టర్ గా మాలెంపాటి సత్యనారాయణకు ప్రత్యేక

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

శుభాకాంక్షలు తెలిపారు. రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి రాష్ట్ర స్థాయి కీలక బాధ్యత చేపట్టడం అభినందనీయమన్నారు. ఇది పర్చూరు నియోజకవర్గానికి గర్వకారణమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడే దిశగా సత్యనారాయణ తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.రైతు కుటుంబానికి చెందిన వ్యక్తికి రాష్ట్ర స్థాయి బాధ్యత రావడం అభినందనీయమని, ఇది పర్చూరు నియోజకవర్గానికి దక్కిన గౌరవమని తెలిపారు.వ్యవసాయ రంగంపై అవగాహన ఉన్న వ్యక్తి పాలక మండలిలో ఉ ఒడటం వల్ల రైతుల ప్రయోజనాలు మరింత బలంగా ప్రతిబింబిస్తాయని ఎమ్మెల్యే విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది కేవలం వ్యక్తిగత నియామకం కాకుండా, రైతు విధానాల్లో మార్పుకు అవకాశం అని రాజకీయ, వ్యవసాయ వర్గాలు భావిస్తున్నాయి.రాష్ట్ర వ్యవసాయ విధానాలకు ప్రభావం విత్తన ధృవీకరణ సంస్థ నిర్ణయాలు భవిష్యత్తు పంటల దిగుబడిపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# వేటపాలెంలో మహాత్మా గాంధీ కి ఘన నివాళి



**వేటపాలెం: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వీరభద్రయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు పోతురాజు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బాలకృష్ణ, మహిళా అధ్యక్షురాలు కవితతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస, సత్యం, త్యాగం వంటి ఆశయాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా నేటి యువత గాంధీ చూపిన మార్గాన్ని అనుసరించి నిజాయితీతో, బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని సూచించారు. గాంధీ సిద్ధాంతాలు దేశ అభివృద్ధికి మార్గదర్శకాలని పేర్కొన్నారు.

# క్రైంకౌంటర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన సెక్రటరీ భాష



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** క్రైమ్ కౌంటర్ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను పెదకూరపాడు మండలం గారపాడు పంచాయతీ సెక్రటరీ సులేమాన్ భాష శుక్రవారం ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల ద్వారా ప్రజలకు ప్రభుత్వంలోని సమాచారం తెలుస్తుందని చెప్పారు . జర్నలిస్టులు ఏదైనా విషయాన్ని శోధించి బయటకు తీగలరని అన్నారు . ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు పనిచేయాలన్నారు . కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్, హెల్పర్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు

# మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

# ఎస్టీయు మండల ప్రధాన కార్యదర్శి షేక్ న్యామతుల్లా





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలకు సంబంధించి ఎస్ టి యు చేస్తున్న దశల వారి ఉద్యమంలో భాగంగా పెదకూరపాడు మండల రెవెన్యూ అధికారికి ఎస్ టి యు పెదకూరపాడు మండల శాఖ తరపున మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు ఎ పి పెదకూరపాడు మండల శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ న్యామతుల్లా , మండల ఆర్థిక కార్యదర్శి సురేష్ ,మండల గౌరవ అధ్యక్షులు రాయపూడి సాంబశివరావు , మండల ఉ పాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , మండల అసోసియేట్ అధ్యక్షులు రమేష్ జిల్లా కౌన్సిలర్ చంద్రయ్య , మహిళా కార్యదర్శులు ఝాన్సీ రాణి , మేరి , త్రివేణి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు

# ఏపీలో అమృత్ భారత్ రైళ్లు: కొత్త టైమింగ్స్ ఎప్పుడు ప్రారంభం?

**జనవరి 30 క్రైమ్ కౌంటర్ న్యూస్):** దక్షిణ రైల్వే పరిధిలో ఇటీవల ప్రారంభమైన అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల టైమింగ్స్‌లో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి.ప్రధాని మోడీ ప్రారంభించిన ఈ మూడు అమృత్ భారత్ రైళ్లతో పాటు మరో రైలు కూడా కొన్ని స్టేషన్లలో సమయాల్లో సవరణ పొందింది. దక్షిణ రైల్వే అధికారులు ఈ మార్పులను అధికారికంగా ప్రకటించి, ఏరువారీ నుంచి కొత్త టైమింగ్స్ అమల్లోకి వస్తాయో కూడా వెల్లడించారు.నాలుగు అమృత్ భారత్ రైళ్లలో మార్పులు

లిదక్షిణ రైల్వే ప్రాంతంలోని ఎంపిక చేసిన స్టేషన్లలో ఈ నాలుగు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల సమయాలను సవరించారు:

రైలు నం.16108: సత్రగచ్చి -- తాంబరం అమృత్ భారత్ వీక్లీ ఎక్స్‌ప్రెస్

రైలు నం.20610: తిరుచ్చిరాపల్లి -- న్యూ జల్పైగురి అమృత్ భారత్ వీక్లీ ఎక్స్‌ప్రెస్

రైలు నం.20604: న్యూ జల్పైగురి -- అమృత్ భారత్ వీక్లీ ఎక్స్‌ప్రెస్

రైలు నం.16121: తాంబరం -- తిరువనంతపురం అమృత్ భారత్ వీక్లీ ఎక్స్‌ప్రెస్

ప్రయాణికులు తమ ప్లాన్ ప్రకారం కొత్త సమయాలను గమనించుకోవడం అవసరం అని అధికారులు సూచించారు.

ఏపీలో టైమింగ్స్ మార్పులు

-రైలు నం.16108 (సత్రగచ్చి -- తాంబరం):శ్రీకాకుళం రోడ్ నుంచి నెల్లూరు స్టేషన్ వరకూ స్వల్ప మార్పులు. తాంబరానికి రాకుయే సమయం 10 నిమిషాలు ముందుగా, ఉదయం 9:05 గా సవరించబడింది. ఫిబ్రవరి 7 నుంచి కొత్త టైమింగ్స్ అమల్లోకి వస్తాయి.

-రైలు నం.20610 (తిరుచ్చిరాపల్లి -- న్యూ జల్పైగురి):ఏపీలోని దువ్వాడ, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం రోడ్, పలాస స్టేషన్లలో టైమింగ్స్ స్వల్పంగా మార్చబడ్డాయి. ఈ మార్పులు ఫిబ్రవరి 4 నుంచి అమల్లోకి వస్తాయి.

-రైలు నం.20604 (న్యూ జల్పైగురి -- అమృత్ భారత్):ఏపీలోని దువ్వాడ, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం రోడ్, పలాస స్టేషన్లలో సమయాలను స్వల్పంగా సవరించారు. ఫిబ్రవరి 1 నుంచి కొత్త టైమింగ్స్ అమల్లోకి వచ్చాయి.

-రైలు నం.16121 (తాంబరం -- తిరువనంతపురం):కేవలం తాంబరం స్టేషన్‌లోనే సమయాన్ని స్వల్పంగా సవరించారు.దక్షిణ రైల్వే ఈ మార్పులను అధికారిక ట్వీట్‌లో షేర్ చేసింది.

# మంత్రితో స్టెప్పులేసింది నేనే..,,కమెడియన్ శాంతి స్వరూప్



**జనవరి 30 క్రైమ్ కౌంటర్ న్యూస్):**జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ విషయంపై స్పందిస్తూ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి టీడీపీ నేతలపై విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. టీడీపీ ఎమ్మెల్యేలు కూన రవికుమార్, కోనేటి ఆదిమూలంతో పాటుగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మీద వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు చేశారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ స్టేజ్ ఎక్కి అశ్లీల డ్యాన్సులు చేస్తున్న?్నరంటూ వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఆ వీడియోపై మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో పాటుగా జబర్దస్త్ కమెడియన్ శాంతిస్వరూప్ కూడా స్పందించారు. మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో డ్యాన్స్ వేసింది తానేనంటూ కమెడియన్ శాంతి స్వరూప్ ఓ వీడియో విడుదల చేశారు.

“ నమస్కారం జగన్ గారూ.. మీరంటే నాకు అభిమానం ఉండేది. అమ్మాయిలతో అశ్లీలంగా డ్యాన్స్ వేసిన మంత్రి అని అన్నారుగా. అది నేనే. మీకు నేను తెలియకపోవచ్చు, కానీ మీ కార్యకర్తలలో కొంతమందికి అయినా నేను తెలిసి ఉ ఒడొచ్చు. మీ షోలు కూడా నేను చేశా. కొంతమంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు నేను తెలుసు. మీరు ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడేముందు కనీసం వారిని అడిగినా నేనెవరో చెప్పేవారేమో.. మీరు నిజానిజాలు తెలుసుకోకుండా లేడీస్‌తో అశ్లీలంగా మంత్రి అనేశారు. సంక్రాంతి పండుగ రోజు రామచంద్రపురంలో సంక్రాంతి సంబరాలు అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం కోసం మంత్రి వాసంశెట్టి సుభాష్ గారు.. హైపర్ ఆది టీమ్‌ను పిలిచారు. దానిలో భాగంగా మేమంతా టీమ్‌గా వెళ్లాం. “”“జనాలను ఎంటర్‌టైన్ చేయడానికి డ్యాన్సు, స్కిట్లు వేస్తాం. అందులో భాగంగా మంత్రి సుభాష్‌ను మాతో పాటూ రెండు స్టెప్పులు వేయమని మేము బలవంతం చేశాం. కళాకారుల మీద గౌరవంతో ఆయన కాదనలేక వచ్చి డ్యాన్స్ చేశారు. ఇంకో విషయం ఏమిటంటే నాతో ఆయన డ్యాన్స్ చేయలేదు. నేనే ఆయన దగ్గరకు వెళ్లి రెండు స్టెప్పులు వేశా. దాన్ని మీరు రికార్డింగ్ డ్యాన్స్ అంటూ అందరినీ బ్ల?ైడ్ చేస్తున్నారు. రికార్డింగ్ డ్యాన్స్ అంటే అమ్మాయిలతో డ్యాన్స్ చేస్తే అంటారు. అదీ రికార్డింగ్ డ్యాన్స్. వేలమంది మధ్యన చేస్తున్న సంక్రాంతి సంబరాలు అనే కార్యక్రమం.

లేడీస్‌కు, లేడీ గెటప్?కు తేడా తెలియదా..“అక్కడున్నవారిని ఎంటర్?టైన్ చేసేందుకు మంత్రి సుభాష్ రెండు స్టెప్పులు వేస్తే.. దానిని ఇంత ప్రచారం చేశారు. దీనివల్ల వారినే కాదు, కళాకారులను కూడా ఇబ్బంది పెడుతున్నారు. ఈవెంట్ల ద్వారానే మేము బతుకుతున్నాం. మీరు అన్న మాటలతో మాపై తప్పుడు అభిప్రాయం కలుగుతుంది. మీరు పెద్దవారు.. అది ఆలోచించకుండా ఇలా మాట్లాడటం సరికాదు. ఆ కార్యక్రమం మూడు రోజులు విజయవంతంగా జరిగింది. అది ఓర్వలేక మీ వాళ్లు ఇలాంటి ప్రచారం చేస్తున్నారు.“నన్ను లేడీ గెటప్‌గా జనం చూస్తుంటారు. అందుకే ఆ కార్యక్రమానికి లేడీ గెటప్‌లో వెళ్లా. మీరు అలా మాట్లడటానికి ముందుకు అసలు విషయం కనుక్కొని మాట్లాడి ఉంటే బాగుండేది. లేడీకి, లేడీ గెటప్‌కు తెలియకుండా నువ్వెలా సీఎం అయ్యావ్ అని కామెంట్లు పెడుతున్నారు. అది చూసి నాకు బాధేస్తోంది.. నేను మీకు చెప్పేంత మనిషిని కాదు. నా బాధను అర్థం చేసుకుంటారని ఈ వీడియో పెడుతున్నా. మీ వాళ్లు ఇంతకుముందు డ్యాన్స్ చేశారుగా.. వాటిని, వీటిని పక్కనపెట్టుకుని చూడండి.. మీకు అర్థమవుతుంది. “ అంటూ కమెడియన్ శాంతిస్వరూప్ చెప్పుకొచ్చారు. “

# క్రైంకౌంటర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన సాగర్, నవీన్



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** క్రైమ్ కౌంటర్ నూతన సంవత్సర క్యాలెండర్ను పెదకూరపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మక్కిన సాగర్ మరియు సీనియర్ నియోజకవర్గ నాయకులు బండారు నవీన్ శుక్రవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్యలో వారధిగా పత్రికలు పనిచేయాలన్నారు . జర్నలిజానికి విలేకరులు పేరు తెచ్చే విధంగా పనిచేయాలని తెలియజేశారు .

# చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో నూతనంగా నిర్మించిన డాక్టర్ కానూరి -జింఖానా మాత శిశు వైద్యాలయాన్ని ప్రారంభించడానికి శుక్రవారం విచ్చేసిన గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి హెలిపాడ్ వద్ద స్వాగతం పలికారు తాడికొండ నియోజక వర్గ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ కూడా ఉన్నారు

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తెనాలి





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** తాడికొండ గ్రామంలో పల్లె పండగ-2 కార్యక్రమం లో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించి 55 లక్షల రూపాయల పనులకు శుక్రవారం ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్

# క్రైంకౌంటర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపీడీవో రవికుమార్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** క్రైమ్ కౌంటర్ తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను క్రోసూరు మండల ఎంపీడీవో జీ రవికుమార్ శుక్రవారం ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తూ రాత్రనకా పగలనకా కష్టపడుతూ వార్తల సమాచారం ఎప్పటికప్పుడు అందించే జర్నలిస్టులు సమాజానికి ఎంతైనా అవసరం అని అన్నారు . మీడియా ద్వారానే మనకు అన్ని విషయాలు ముందుగానే తెలుస్తాయని తెలిపారు . మీడియా లేకపోతే సమాచార వ్యవస్థ కష్టమన్నారు . మీడియా సోదరులు అందరు గౌరవించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి- ప్రజా దర్బార్ కు వినతుల వెల్లువ

**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:** ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ నియోజకవర్గ ప్రజల కోసం చీఫ్ విప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు ప్రజా దర్బార్ కు హాజరై వారి సమస్యలను చీఫ్ విప్ జీవి ఆంజనేయులుకు విన్నవించుకున్నారు. ప్రతి ఒక్కరి సమస్యను అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపుతానని చీఫ్ విప్ జీవి పేర్కొన్నారు. 33 అర్జీలు వచ్చాయి వినుకొండ పట్టణముతోపాటు గ్రామాల్లో పింఛన్లు, సైడ్ డ్రైన్స్, సిసి రోడ్స్, భూసమస్యలు, తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వివిధ వర్గాల ప్రజలు విన్నవించారు. ఫిర్యాదులను పరిశీలించిన చీఫ్ విప్ జీవి ఆంజనేయులు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కూటమి పాలనలో ప్రజలందరికీ సమన్యాయం



జరుగుతుందని వివరించారు. సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తూ ప్రజా ప్రభుత్వం గా ప్రజల మన్ననలు పొందిందన్నారు.


# మేనిఫెస్టో హామీ లను నెరవేర్చండి యస్టీయు పెద్దవడుగురు,!!



**పెద్దవడుగూరు, జనవరి క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు, మండలపరిధిలోని ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్సనర్ల కు మేనిఫెస్టో లో హామీల అమలు కోరుతూ తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా యస్టీయు పెద్దవడుగురు మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి డిప్యూటీ తహశీల్దార్ గారికి మెమోరాండం సమర్పించండి మేలైనది. ఈ సందర్భంగా యస్టీయు పెద్దవడుగురు అధ్యక్షులు యన్ పులికొండ, సెక్రటరీ నాగేంద్ర, జిల్లా నాయకుడు విశ్రాంత ప్రాధ్యానోపాధయుడు నారాయణస్వామి, జిల్లా నాయకుడు రామాంజినేయులురెడ్డి, జిల్లా నాయకుడు చంద్రశేఖర్,మండల ఉపాధ్యక్షులురమేష్, ట్రెజరరీ మహేష్, విజయ్, ఇతర ఉపాధ్యాయులు, మహిళఉపాధ్యాయులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శేషం రాజు, రంగనాయకులు, ఉస్సేన్ పీరా హాజరయ్యారు. మండల అధ్యక్షులు యన్ పులికొండ మాట్లాడుతూ 11 వ పి. ఆర్. సి గడువు పూర్తయి 30 నెలలు గడిచినా 12 వ పి. ఆర్. సి కమిటీ ఏర్పాటు చేయక పోవడం దురదృష్టకరమని వెంటనే పి. ఆర్. సి కమిటీ వేసి 30% ఐ. ఆర్ ప్రకటించాలని. సి. పి. యస్ ను రద్దు అంశం పై వెంటనే నిర్ణయం తీసుకొని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్సనర్ల కు పదవి విరమణ చేసిన ఉద్యోగులకు పదవీ విరమణ చేసిన మరుసటి రోజునే పెన్షన్ సౌలభ్యం కల్పించాలని పెండింగ్ లో ఉన్న 4 డి.ఎ లను వెంటనే ప్రకటించాలని,మ.ఇన్ సర్వీస్ ఉపాధ్యాయ లకు టెట్ నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. .

# ఏపీలో రాజకీయ వేడి.. ఫిబ్రవరి 3న మరోసారి రాష్ట్ర మంత్రివర్గ భేటీ!

**జనవరి 30 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఫిబ్రవరి 3వ తేదీన రాష్ట్ర మంత్రివర్గం భేటీ కానుంది. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం వేదికగా జరగనున్న ఈ సమావేశంలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. సాధారణంగా కేబినెట్ సమావేశాలు నిర్ణీత విరామాలతో జరుగుతుంటాయి, కానీ గత సమావేశం ముగిసిన వారం రోజుల వ్యవధిలోనే మళ్ళీ మంత్రులు భేటీ కావాలని నిర్ణయించడం ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది.ముఖ్యంగా ఫిబ్రవరి 11వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఈ కేబినెట్ భేటీ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, వివిధ శాఖలకు కేటాయించాల్సిన నిధులు, మరియు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. బడ్జెట్ రూపకల్పనలో భాగంగా ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై ముఖ్యమంత్రి మంత్రులకు దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది.కేవలం బడ్జెట్ అంశాలే కాకుండా, రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మరియు పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టుల పురోగతిపై కూడా ఈ భేటీలో చర్చ జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. గత నెల 28న జరిగిన కేబినెట్ సమావేశంలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నప్పటికీ, మిగిలిపోయిన మరికొన్ని పాలనాపరమైన అంశాలను ఈ సమావేశంలో క్లియర్ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తక్కువ సమయంలోనే రెండోసారి సమావేశం



కావడాన్ని బట్టి చూస్తే, రాబోయే బడ్జెట్ సెషన్లను ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందో అర్థం చేసుకోవచ్చు. మొత్తానికి ఫిబ్రవరి 3న జరగబోయే ఈ మంత్రివర్గ సమావేశం రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికలకు ఒక దిక్సూచిగా మారనుంది. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలు దిశగా ఏవైనా కీలక ప్రకటనలు వస్తాయా అని రాష్ట్ర ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే పూర్తిస్థాయి బడ్జెట్ తుది మెరుగులు దిద్దుకోవడానికి ఈ సమావేశం ఒక కీలక వేదిక కానుంది.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.